విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ బుధవారం 27 నవంబర్ 2024 పేజీలు :6 వేల : 5.00

## అణు యుద్ధాలకు సిద్ధంగా ఉండండి : రష్యా హెచ్చరిక



**మన వార్త** పశ్చిమ దేశాలు అణు యుద్ధాలకు సిద్ధంగా ఉండాలని రష్యా హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా, యూరప్ దేశాలు ఉక్రెయిన్ కు అణ్వాయుధాలు సరఫరా చేసి భారీ యుద్ధానికి తెరలేపారని రష్యన్ సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ ఛైర్మన్ డిమిత్రి మెద్వదేవ్ తీవ్ర ఆరోపణలు చేశారు.ప్రపంచంలోని ఎంతో మంది అమాయకుల ప్రాణాలు తీసేందుకు సిద్ధమయ్యారని అన్నారు. మాపై అణ్వాయుధాలు ప్రయోగిస్తే జరగబోయే పరిణామాలకు పశ్చిమ దేశాలు సిద్ధంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఇటీవల అమెరికా, యూరప్ వర్గాలు ఉక్రెయిన్ కు అణు ఆయుధాలు సరఫరా చేసేందుకు సిద్ధమవుతున్నట్టు న్యూయార్క్ టైమ్స్ కథనాలు రాసింది. అలాగే బ్రిటన్ భారీగా క్షిపణులకు ఉక్రెయిన్ కి తరలించింది. రష్యాపై క్షిపణుల దాడికి పశ్చిమ దేశాలు కీవ్ కు అనుమతులు ఇచ్చినట్టు సమాచారం. దీంతో తాము కూడా అణ్వాయుధాలను వాడేందుకు సిద్ధమవుతున్నట్టు రష్యా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## ఖమ్మంలో నకిలీ పత్రాలతో లోన్లు




**మన వార్త** ఖమ్మంలోని డీసీసీబీకి చెందిన రెండు బ్రాంచ్ లలో కేటుగాళ్లు ఫేక్ అడ్రస్ ప్రూఫ్ లతో నకిలీ బంగారు ఆభరణాలు పెట్టి లోన్లు పొందిన ఘటనలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి.డీసీసీబీ బ్యాంకుతో పాటు మరో ఆరు కార్పొరేట్ బ్యాంకుల్లో కూడా ఇదే తరహా మోసం జరిగినట్లు ఆయా బ్యాంకుల అధికారులు గుర్తించారు. ఖమ్మం నగరంలోని ఏపీజీవీబీ, మహారాష్ట్ర, బీవోఐ, పంజాబ్ తదితర బ్యాంకుల్లో నకిలీ బ్రాస్ లెట్లు,ఫేక్ పత్రాలతో క్రాప్‌లోన్లు పొందినట్లు చెబుతున్నారు. మోసపోయిన బ్యాంకుల్లో ఎస్బీఐ బ్రాంచ్ కూడా ఉందని సమాచారం. డీసీసీబీ బ్యాంక్ అధికారులు మాత్రం రెండు బ్రాంచ్ లలో కలిపి సుమారు రూ. 10 లక్షల లోన్లు పొందినట్లు చెబుతున్నారు. ఈ వ్యవహారం నాలుగు రోజుల కింద గుర్తించిన ఆఫీసర్లు, ఇంటర్నల్? ఎంక్వైరీ చేస్తున్నారు. అలాగే ఖమ్మం నగరంలోని ట్రంక్ రోడ్డులో ఉన్న ఏపీజీవీబీ బ్రాంచ్‌లో ఇలాగే లోన్లు తీసుకున్నట్లు బయట పడింది. నకిలీ బంగారంతో లోన్లు ఇచ్చి మోసపోయామని ఆయా బ్యాంకుల స్టాఫ్ గుర్తించి, వారి అడ్రస్ కు వెళ్లి ఆరా తీయగా.. మోసం చేసిన వారు అందుబాటులోకి రాలేదు. వారిపై పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టకుండా, రికవరీ చేయాలనే యోచనలో ఉన్నట్లు సమాచారం. పోలీస్ కేసు పెడితే లోన్ల రికవరీ సాధ్యం కాదనే ఉద్దేశంతో, మోసగాళ్ల ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఇదిలాఉంటే మోసగాళ్లకు సహకరించిన, లోన్లు ఇచ్చిన ఉద్యోగుల పాత్ర ఎంత ఉందనే విషయంపై ఉన్నతాధికారులు విచారిస్తున్నారు.

## ఘట్కేసర్ కరెంట్ ఆఫీసులో ఏసీబీ రైడ్స్
## అడ్డంగా బుక్కైన ఏఈ, లైన్ మెన్




**మన వార్త** రాష్ట్రవ్యాప్తంగా అవినీతి అధికారులపై యాంటి కరప్షన్ బ్యూరో (ఏసీబీ) ఉక్కు మోపుతోంది. ప్రజల అవసరాలను ఆసరా చేసుకుని ప్రభుత్వ అధికారులు లంచం తీసుకుంటున్నట్లు సమాచారం వస్తే వెంటనే అక్కడి వాలిపోయి..అవినీతి అధికారుల భరతం పడుతోంది ఏసీబీ. ఈ క్రమంలోనే 2024, నవంబర్ 26వ తేదీన మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ కరెంట్ ఆఫీసులో ఏసీబీ అధికారులు ఆకస్మిక రైడ్స్ చేశారు. ఓ వ్యక్తి నుండి రూ. 15 వేలు లంచం తీసుకుంటుండగా కరెంటు ఏఈ బలరాం నాయక్, లైన్ మెన్ హేమంత్ నాయక్?ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాధితుడి నుండి ఎందుకు లంచం డిమాండ్ చేశారు.. ఎంత డిమాండ్ చేశారా అన్నది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఘట్కేసర్ కరెంట్ ఆఫీసులో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తోన్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


# వీళ్లు మనుషులేనా....!
## కడ చూపుకైనా రాని కన్నబిడ్డలు




**మన వార్త** కన్న బిడ్డలున్నా కడసారి చూపునకు నోచుకోలేదు వృద్ధురాలు దుర్గమ్మ.అనాథాశ్రమ నిర్వాహకుడే ఆమె అంత్యక్రియలు పూర్తి చేశాడు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెదిర గ్రామానికి చెందిన దుర్గమ్మకు కొడుకు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ఆమె భర్త, కొడుకు కొన్నేండ్ల కింద అనారోగ్యంతో చనిపోయారు. అప్పటి నుంచి ఒంటరిగా బతుకుతుండగా.. వృద్ధాప్యంలోనూ తల్లిని కూతుళ్లు చేరదీయలేదు. కూలీ చేసుకుంటూ కాలం వెళ్లదీసింది. ఆరోగ్యం సహకరించకపోవడంతో చివరకు రామడుగు పోలీసులను ఆశ్రయించింది. కూతుళ్లు, కోడలితో మాట్లాడినా తమకేం సంబంధం లేదన్నట్లుగా పట్టించుకోలేదు. దీంతో వెలిచాల శివారులోని స్పందన అనాథ ఆశ్రమంలో దుర్గమ్మను చేర్పించారు. 10 రోజుల కింద ఆరోగ్యం క్షీణించడంతో ఆశ్రమ నిర్వాహకుడు కరీంనగర్? ప్రభుత్వ హాస్పిటల్?లో చేర్పించారు. ఆమె ఆరోగ్యం పూర్తిగా క్షీణించిందని, ఇంటికి తీసుకెళ్లాలని మూడు రోజుల కింద డాక్టర్లు సూచించగా, ఆశ్రమానికి తీసుకెళ్లారు. చివరి చూపుకైనా ఆమెను కుటుంబసభ్యుల చెంతకు చేర్చాలని ఆశ్రమ నిర్వాహకుడు సమాచారం అందించాడు.అయినా ఎవరూ రాలేదు. ఆదివారం దుర్గమ్మ మృతి చెందినట్టు తెలిపినా పట్టించుకోలేదు. అటువైపు వెళ్లలేదు. దీంతో ఆశ్రమ నిర్వాహకుడు మంచికట్ల శ్రీనివాస్ మృతురాలు దుర్గమ్మ దహన సంస్కారాలు పూర్తి చేశాడు. అయినవాళ్లు రాకున్నా మానవత్వం చాటుకున్నాడు.

## తుఫాన్ ఫెంగల్ ఇలా దూసుకొచ్చేస్తోంది

29న తీరం దాటుతుంది.. ఆ రాష్ట్రాలకు రెడ్ అలర్ట్..




**మన వార్త** బగాళాఖాతంలోని వాయుగుండం తుఫాన్ గా మారుతుంది. 2024, నవంబర్ 27వ తేదీ సాయంత్రం అంటే.. బుధవారం సాయంత్రం 5 గంటలకు వాయుగుండం.. తుఫాన్ గా మారుతుంది.ప్రస్తుతం శ్రీలంక తీరం దగ్గరలో ఉన్న తుఫాన్ ఫెంగల్.. అత్యంత వేగంగా.. భారతదేశం వైపు దూసుకొస్తుంది. ఈ తుఫాన్ తమిళనాడు రాష్ట్రంలో.. నవంబర్ 29వ తేదీన తీరం దాటనున్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలోనే.. తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రానికి రెడ్ అలర్ట్ జారీ చేయగా.. ఏపీకి ఎల్లో అలర్ట్ ఇచ్చింది వాతావరణ శాఖ.నవంబర్ 26వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయానికి.. తుఫాన్ ఫెంగల్ గంటకు 12 కిలోమీటర్ల వేగంతో కదులుతుంది. నాగపట్నంకు 590 కిలోమీటర్ల దూరంలో.. పుదుచ్చేరికి 700 కిలోమీటర్ల దూరంలో.. చెన్నై సిటీకి 800 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయ్యింది. ప్రస్తుతం తీవ్ర వాయుగుండంగా ఉన్న ఇది.. 27వ తేదీ సాయంత్రానికి తుఫాన్ గా మారుతుంది. చెన్నై సిటీకి ఈ తుఫాన్ 800 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో.. మధ్యలో దిశ మార్చుకునే అవకాశాలు కూడా లేకపోలేదు. ఇప్పటికి అయితే ఇది తమిళనాడు వైపు వస్తున్నట్లు ప్రకటించిన అధికారులు.. హై అలర్ట్ జారీ చేశారు.తుఫాన్ ఫెంగల్ ప్రభావంతో నవంబర్ 30వ తేదీ వరకు తమిళనాడులో భారీ వర్షాలు పడనున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని కోస్తా జిల్లాలు అయిన నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడనున్నాయి. కొన్ని చోట్ల తేలికపాటి వానలు పడనున్నాయి. రైతులు అందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని.. కోతలు ఉంటే వెంటనే పనులు చేసుకోవాలని.. కల్లాల్లోని పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని సూచిస్తున్నారు వాతావరణ శాఖ అధికారులు. నవంబర్ 29వ తేదీ వరకు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లోని మత్స్యకారులు.. సముద్రంలో వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు అధికారులు. తీరం వెంట 50 నుంచి 85 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని.. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు అధికారులు. తుఫాన్ ఫెంగల్ ప్రభావం తెలంగాణపై ఉండదని.. అక్కడక్కడ.. కొన్ని చోట్ల మోస్తరు వానలు పడే సూచనలు మాత్రమే ఉన్నాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## జీడిమెట్లలో భారీ అగ్నిప్రమాదం

ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ




**మన వార్త** జీడిమెట్ల ఎస్ఎస్వీ ప్లాస్టిక్ పరిశ్రమలో అగ్నిప్రమాదం సంభవించింది. 7 ఫైర్‌ఇంజిన్లు, 40 వాటర్ ట్యాంకర్ల సాయంతో మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ ఎంతకీ అదుపులోకి రావడం లేదు మంటలు అంతకంతకూ పెరుగుతున్నాయి. పరిశ్రమలోని మూడో అంతస్తులో చెలరేగిన మంటలు గ్రౌండ్ ఫ్లోర్ వరకూ వ్యాపించాయి. దట్టమైన పొగ ఆ ప్రాంతమంతా వ్యాపించింది. పరిశ్రమలోని మొదటి అంతస్తులో అధిక మొత్తంలో పాలిథిన్ సంచుల తయారీకి వినియోగించే ముడి సరకు ఉండడంతో మంటలు అదుపుచేయడం కష్టంగా మారింది. మంటలను అదుపుచేసేందుకు అగ్నిమాపక సిబ్బంది, డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ, నాలుగు పోలీసు స్టేషన్లకు చెందిన సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. దీనికి తోడు రాత్రి కావడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. పరిశ్రమ భవనం కూలిపోయే స్థితికి వచ్చిందని అధికారులు చెబుతున్నారు. మంటలు అదుపులోకి రావకపోవడంతో దూలపల్లి రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ట్రాఫిక్ను మళ్లించారు.

## వసతి గృహంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం




**–రాజ్యాంగ పీఠికను చదివిన విద్యార్థులు...**

**జహీరాబాద్, నవంబర్ 26 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో గల ప్రభుత్వ బాలుర కళాశాల వసతి గృహం లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వసతి గృహం సంక్షేమ అధికారి బి కృష్ణవంశి విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, రాజ్యాంగ పీఠికను చదివించారు. బ్రిటీష్ పాలకులు భారత దేశాన్ని వదిలి వెళ్ళిన తర్వాత దేశ స్వ పరిపాలన సౌలభ్యం కొరకు సొంత రాజ్యాంగం అనివార్యమయిందని కృష్ణవంశి విద్యార్థులకు సూచించారు. అప్పటి దేశ పెద్దల అభ్యర్థన మేరకు బాబా సాహెబ్ డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రచనకు పూనుకున్నారని తెలిపారు. రాజ్యాంగ రచన కమిటి లో పలువురు సభ్యులు ఉన్నప్పటికీ, పలు కారణాలతో రాజ్యాంగ రచన పూర్తి బాధ్యత అంబేద్కర్ పైనే పడిందని అన్నారు. 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల రాజ్యాంగ రచనకు పూర్తి సమయం పట్టిందని, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలతో, ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంగా రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగం 26 నవంబర్ 1949 న ఆమోదించబడిందని అన్నారు. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజ్యాంగ ఫలాలను అందించడానికి కృషి చేసిన నాడు, రాజ్యాంగ స్ఫూర్తి సంపూర్ణంగా అమలు జరిగిన రోజుగా నిలుస్తుందని అన్నారు. అలాంటి రోజు కొరకు దేశ ప్రజలు ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం పట్ల అవగాహన లేక, చట్టాలను నిర్లక్ష్యం చేసేవారు పాలకులుగా మారితే, దేశ భవిష్యత్తు అధోగతికి దిగజారుతుందని, స్వతంత్రం నా జన్మహక్కుగా భావించి, రాజ్యాంగ అవగాహనతో నిస్వార్థంగా రాజ్యాంగ చట్టాలను అమలు చేస్తే దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. ఆయా మతాచారాలు వేరు వేరుగా ఉన్నప్పటికీ, భారత్ దేశ పౌరులందరు రాజ్యాంగానికి కట్టుబడి ఉండాల్సిందే అని అన్నారు. కుల మతాలకు అతీతంగా సమ సమాజ నిర్మాణం కొరకు, రాజ్యాంగంలో నిబంధనలు పొందు పరచబడ్డాయని, రాజ్యాంగానికి ఎవరు అతీతులు కారన్నారు.


## ఆర్బిట్ స్కూల్లో 75వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు





**హసన్ పర్తి నవంబర్ 26(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** హసన్పర్తి మండలంలో 65 డివిజన్ ఎల్లాపూర్ శివారులో గల ఆర్బిట్ ఇ-టెక్నో స్కూలులో మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. రాజ్యాంగం ఏర్పాటు చేసి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ దేశం క్రమపద్ధతిలో ప్రజలకు హక్కులు కల్పించేలా, న్యాయం జరిగేలా చేయడానికి రాజ్యాంగం ఎంతో ముఖ్యమని, అలాంటి రాజ్యాంగం ఆవిష్కరించబడిన రోజు రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కాన్స్టిట్యూషన్ డే అక్షర రూపంలో ప్రదర్శన చేపట్టారు. ఇందులో భాగంగా చిత్రలేఖనము, వ్యాసరచన పోటీలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్. హారిక రెడ్డి అకాడమిక్ ఇంచార్జ్ వాసుదేవ రెడ్డి,మధుకర్, కళ్యాణి, సారంగపాణి, వహీదా బేగం, జావిద్ ఖాన్, షర్మిల, వెంకటేష్, రంజిత్, వినయ్ కుమార్, రాహుల్ రాజ్, రాజ్ కుమార్, రూపా దేవి, శ్రీకాంత్, కృష్ణవేణి, శ్వేతా రెడ్డి, ప్రశాంత్, శ్వేత, ప్రవళిక, సాయి కళ్యాణ్, నవీన్,శ్రీనివాస్, రజిత విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా, పట్టణ అధ్యక్షులను సన్మానించిన ట్రస్టు సభ్యులు



**–మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.....**

**వేములవాడ నవంబర్ 26 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట ఆధ్వర్యంలో నేటి అన్నదాన కార్యక్రమం అనంతరం రాజన్న సిరిసిల్ల ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథం, వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిద్దంశెట్టి వేణు, జిల్లా కోశాధికారి చీకోటి నాగరాజును ట్రస్టు ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మహేష్ తెలియజేశారు. ట్రస్టు సభ్యులు నగుబోతు రవీందర్, బెజ్జంకి రవీందర్ మరియూ చల్లా సత్తయ్య మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లా వైశ్యులకే కాకుండా అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందించాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు బుస్స దశరథం మాట్లాడుతూ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో గత 1312 రోజులుగా అన్నార్తులకు, పేదలకు అన్నదానం చేయడమే కాకుండా ఆపత్తులో ఉన్నవారికి ఆర్థికసాయం అందించడం గొప్ప విషయమని, ఇన్ని రోజులుగా సేవలు అందిస్తున్న, విరాళాలు అందిస్తున్న ట్రస్టు సభ్యులను, దాతలను అభినందించారు. అంతే కాకుండా మమ్మల్ని సన్మానించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు వారికి ఋణపడి ఉంటామని, మా వంతు సహాయ సహకారాలు ట్రస్టుకు ఎల్లవేళలా ఉంటా యన్నారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలతో పాటు ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

### సీసీ కెమెరాల కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రేణు రెడ్డి

## పది వేల రూపాయలు ఆర్థిక సాయం



**నవంబర్.26.మన వార్త ప్రతినిధి**

గట్టు ఇప్పలపల్లి గ్రామానికి దొంగతనాలని గుర్తించడానికి సీసీ కెమెరాలకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రేణు రెడ్డి తన వంతుగా సీసీ కెమెరాలకి పదివేల రూపాయలు ఎస్సై శ్రీకాంత్ కి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకుర్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రఘు రాములు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మోహన్ రెడ్డి,డేవిడ్, మట్ట అంజయ్య,ఏదుల మచ్చేందర్,ఏదులశంకర్,శివ,పవన్ వాల్మీకి,చెన్నకేశవులు,తదితరులు పాల్గొన్నారు.

## బి.సి.కులాల నాయకులతో సమావేశం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..



**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 26 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భముగా ఏర్పాటు చేసిన బి.సి.సమావేశం లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.బి.సి ల పక్షాన మాట్లాడడం గర్వంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బి.సి కులగణన విధి విధానాలను 2001వ సంవత్సరం జరిపిన జనగణన, సుప్రీం కోర్టు మార్గదర్శకాలను ఆధారంగా బి.సి ల రిజర్వేషన్ యాభై శాతానికి మించరాదని గెజిట్లో పొందుపరచిన అంశాన్ని సమావేశం దృష్టికి తెచ్చారు.ప్రభుత్వానికి బి.సి.ల సంక్షేమం పై చిత్తశుద్ధి ఉంటే డెబ్బై శాతం ఉన్న బీసీలకు యాభై శాతం రిజర్వేషన్ పరిమితం ఎందుకుచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దీని పై పునరసమీక్షించాలని అన్నారు. తాను కూడా ఎంతోమందిమేధావులతో చర్చలు జరిపి పలు అంశాల పై సంపూర్ణ అవగాహనతో ఈ సమావేశం ఏర్పాటు చేశానని.బి.సి.కులగణన సర్వేను ప్లానింగ్ కమిషన్ ద్వారా నిర్వహించడంతో రాజకీయ పరమైన సమస్యలు తలెత్తుతాయని, ప్రత్యేక విభాగంతో కులగనన చేయించాలని,లేకపోతే చాలా వరకు రాజకీయ ప్రాతినిధ్యం లేని కొన్ని బి.సి కులాలకు అన్యాయం జరుగుతుందని, ఇప్పటికే చాలా బి.సి కులాలను గుర్తించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని, కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యంలో ద్వారా కూడా కులగణన నిర్వహించాలని ఎమ్మెల్యే అన్నారు, కేంద్ర ప్రభుత్వంలో కూడా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, అన్ని బి.సి.కులాలకు సమ ప్రాధాన్యత ఇవ్వాలని. బి.సి. ల చైతన్యమే లక్ష్యంగా కులాలకతీతంగా పోరాటం చేస్తానని, ఈ విషయం పై బి.సి గొంతుకను శాసనసభ ద్వారా ప్రభుత్వానికి వినిపించడంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాస్తానని అన్నారు.అన్ని కుల సంఘాలు వారి అభిప్రాయం తెలుపుతూ సమస్యలను తెలియజేస్తూ వినతిపత్రాలు ఇవ్వాలని కోరారు. కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక్క రెడ్డి నాయకుడు బి.సి.లను అనచివేసేందుకు రాజకీయ కుట్ర చేస్తున్న సమయంలో మల్కాజిగిరి నియోజకవర్గంలో మరో రెడ్డి బి.సి.ల పక్షాన పోరాటం చేస్తున్నాడంటూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేస్తున్న పోరాటానికి మద్దతు తెలియజేశారు. ఎంతోమంది ఎమ్మెల్యేలను చూసిన ఈ మల్కాజిగిరి గడ్డ మీద బి.సి.ల పక్షాన నిలిచిన ఏకైక నాయకుడు మన రాజన్న అని అన్నారు. అంతే కాకుండా మల్కాజిగిరి బి.సి.కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి పై పాట పాడి తన అభిమానం చాటుకున్నాడు.

## భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన బి.ఎస్.పి నాయకులు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 26 మన వార్త ప్రతినిధి అంతోని:** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బహుజన సమాజ్ పార్టీ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు యాకస్వామి, కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జ్ గౌడ సుదర్శన్ అతిథులుగా జిల్లా అధ్యక్షులు మానోత్ రవీందర్ నాయక్ హాజరయ్యారు. జిల్లా ఇంచార్జ్ గౌడ సుదర్శన్ మాట్లాడుతూ,బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ విశిష్టతను తెలిపారు.రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం బహుజనులమైన మన అందరి పైన ఉందని అన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఎర్రవల్లి మల్లేష్ మహిళా నాయకురాలు సుప్రియ జవహర్ నగర్ మున్సిపల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుజతా విద్యానికేతన్ పాఠశాల లో ఘనంగా భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**హసన్ పర్తి నవంబర్ 26 ( మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** హసన్పర్తి మండలంలో 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో ఘనంగా 75 వ రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరై. రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. శివకుమార్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అత్యంత పేదరికంలో నుండి పట్టుదలతో శ్రమించి అత్యున్నత చదువులు చదివి. మన రాజ్యాంగాన్ని రచించడానికి అధ్యక్షునిగా. వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించారని, రాజ్యాంగ పరిషత్ వారు 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించారని తెలిపారు. రాజ్యాంగము 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని, జనవరి 26ను గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుసరించి భారత పౌరులుగా మనకు ప్రాథమిక హక్కులని కాకుండా ప్రాథమిక విధులను కూడా పొందుపరచారని, భారత పౌరులమైన మనం బాధ్యతయుతంగా ఎవరి కర్తవ్యాన్ని వాళ్ళు సక్రమంగా నిర్వర్తిస్తూ దేశానికి సేవ చేసి దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని విద్యార్థులుగా భావిభారత పౌరులుగా ఎదిగే మీరు క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి పాఠశాలకు పేరు తేవాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ మాట్లాడుతూ రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం ఎనిమిది షెడ్యూలు 395 ప్రకరణలతో కూడుకున్న రాజ్యాంగము ఇప్పటివరకు సుమారు 110 సార్లు రాజ్యాంగ సవరణలు చేసి 12 షెడ్యూలు నాలుగు వందల పై చిలుకు ప్రకరణలు ఉన్నాయని మనం రాజ్యాంగాన్ని గౌరవించాలని మనకు ఇంత స్వేచ్ఛ స్వాతంత్రాలు ప్రాథమిక హక్కులు రాజ్యాంగం ద్వారానే సమకూరినయని కాబట్టి రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దేశ గౌరవాన్ని పెంపొందించేలా అందరం కృషి చేయాలని మన పాఠశాలలో చదువుతోపాటు అనేక సహ పాఠ్యాంశాలకు ప్రాధాన్యమిస్తూ సామాజిక అంశాల పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతున్నదని విద్యార్థులుగా మీరు ఉన్నత చదువులు చదివి దేశభక్తిని కలిగి ఉండాలని బోధించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులచే రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు,వెంకట్,వెంకటేశ్వర్లు, ప్రవీణ్, రాధా కుమారి,సబిహా బేగం,సిహెచ్ సుచిత్ర,సిహెచ్ సంధ్య,జి సంధ్య,ప్రవళిక,సరిత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై దృష్టి పెట్టని కొంత మంది ప్రజా ప్రతినిదులు..!



**జహీరాబాద్, నవంబర్ 26 (మన వార్తా):** కొందరు ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రజా దద్దమ్మలని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల ఓటు ద్వారా ప్రభుత్వం కల్పించిన తన హోదాను, ప్రజాస్వామ్యంలో యజమనులైన ప్రజలముందు తాను గొప్పవాడి (తోపు) గా భావిస్తూ, తనకు లేని సేవా స్వభావాన్ని ప్రదర్శిస్తూ, తమ సొంత సంపాదన కొరకే పదవి కాలం వెళ్లదీయడమే ప్రజా ప్రతినిది పని అని అనుకుంటున్నారని విచారం వ్యక్తం చేస్తున్నారు. విందులు వినోదాలలో పాల్గొనడానికి ప్రజా ప్రతినిధులు చూపుతున్న చిత్తశుద్ధి, ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడంలో చూపడం లేదన్న ప్రజా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పాలక వ్యవస్థలో రోజురోజుకూ అవినీతి అక్రమాలు పెరిగిపోతున్నాయని, ప్రజల కనీస సౌకర్యాలు తీర్చడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని, ప్రజలకు విద్యా, ఆరోగ్యం, ఉపాధి కల్పించడం లో ప్రజా ప్రతినిధులు, పాలకులు, బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నారని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్యం అందడం లేదని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ నీరుగారుతుందని, విద్యావంతులైన నిరుద్యోగులు, అడ్డా కూలీలుగా మారుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వాగ్ధానంతో ప్రజా ప్రతినిధులుగా మారి, రాజకీయాన్ని సొంత వ్యాపార సంస్థగా భావిస్తున్నారని అంటున్నారు. రాజకీయాన్ని పెట్టుబడి వ్యవస్థగా మార్చి, వారసత్వ రాజకీయాలను కొనసాగిస్తూ, సామాన్య మధ్య తరగతి ప్రజలను ఓటు బ్యాంకుగా మార్చుకున్నారని తమ నిస్సహాయతను ప్రదర్శిస్తున్నారు. ప్రజలను ప్రజాస్వామ్య యజమానులుగా, పాలకులను సేవకులుగా మార్చే వ్యవస్థ కొరకు కృషి చెయ్యాల్సిన బాధ్యత విద్యావంతులైన యువతపై ఉందని ప్రజాస్వామ్యవాదులు గుర్తు చేస్తున్నారు.

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత




**హసన్ పర్తి, నవంబరు 26(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** హసన్ పర్తి మండలంలోని 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో ఇండస్ట్రియల్ వినియోగదారులకు 27 బుధవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారి ఏడీ అశోక్ తెలిపారు. నేషనల్ హైవే రోడ్ పనుల కారణం గా విద్యుత్తు నిలిపి వేయడం జరుగుతుంది కావున వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏడీ అశోక్ కోరారు.

## భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 26 ( మన వార్త ప్రతినిధి)** దేశ పౌరులకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ప్రజలందరికీ కూనంనేని సాంబశివరావు భారత రాజ్యాంగ దినోత్సవ" శుభాకాంక్షలు తెలియజేశారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మార్గనిర్దేశనంలో అందించిన రాజ్యాంగ ఫలాలు ప్రజలందరికీ అందాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పమని ఎంఎల్ఏ గారు చెప్పారు. 1949 నవంబర్ 26 న రాజ్యాంగాన్ని ఆమోదిస్తూ తీసుకున్న నిర్ణయంతో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా పరిఢవిల్లుతోందని అన్నారు. దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన రాజ్యాంగ నిర్మాతలను సంవిధాన్ దివస్ రోజున స్మరించుకోవడమే కాకుండా రాజ్యాంగ విలువలు కాపాడుతూ ఆ మహాశయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం పనిచేయాలని ఎంఎల్ఏ గారు ఆకాంక్షించారు. ప్రతినిత్యం మన హక్కులు, బాధ్యతలను గుర్తుచేస్తూ అందరికీ సమానావకాశాలతో ప్రగతిపథంలో బాటలు వేయడానికి నిత్యస్ఫూర్తిగా నిలిచే మూలస్తంభం మన రాజ్యాంగం అని ఎంఎల్ఏ పేర్కొన్నారు.

## కేరళ మోడల్ హైస్కూల్లో ఘనంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**ఇల్లంతకుంట నవంబర్: 26 ( మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్ లో భారతదేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకుంటూ,జాతీయ రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి విద్యార్థులలో ఐక్యతా భావాన్ని పెంపొందించడానికి వారికి రాజ్యాంగ పీఠిక చార్ట్ ప్రదర్శన,ఉపన్యాసాలు,క్విజ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణ కుమార్ మాట్లాడుతూ న్యాయం సమ్మిళిత అభివృద్ధి వైపు దేశాన్ని నడిపించడంలో ప్రాముఖ్యత చూపిస్తుందన్నారు. భారతదేశాన్ని సార్వభౌమ,సామ్యవాద,లౌకిక, ప్రజాస్వామ్య న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం యొక్క ప్రధాన సూత్రాలను ప్రతిబింబిస్తుందన్నారు.రాజ్యాంగం దేశం యొక్క బహువచన స్వభావాన్ని గౌరవించడం ద్వారా భిన్నత్వంలో ఏకత్వాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిన్సీ,నరేష్ రెడ్డి,బాలకృష్ణ,ఘనీ బిజూ,మహేందర్,రాజేందర్,రేణుక, నాయనా,దివ్య లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హసన్ పర్తి నవంబర్26(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** హసన్ పర్తి మండల కేంద్రంలోని సుధాన్ పల్లి గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు 12లక్షల రూపాయల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణానికి, ఐదు లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకు స్థాపన చేశారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. అంగన్వాడి పిల్లలకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం, గ్రామంలోని 222 మంది రైతులకు కోటి నలభై లక్షల రుణమాఫీ చేశారని, టెక్నికల్ సమస్యలతో రుణమాఫీ కానీ వారికి కోసం ప్రభుత్వం రుణమాఫీ చేయడానికి కట్టుబడి ఉందని అన్నారు. గ్రామంలో ఇతర సమస్యలను పూర్తి చేస్తానని, గ్రామ రైతుల కోసం కెనాల్ కాలువ శుభ్రం చేయించి అందుబాటులోకి తీసుకొని వస్తామని, రైతులు కోరిన రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,డిప్యూటీ తహసీల్దార్ రహీం , ఏపీవో విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, తంగళ్ళపల్లి తిరుపతి, మాజీ సర్పంచ్ పెసరు శ్రీనివాస్ రెడ్డి, ఆకారపు రాజు, కొడెపాక నరేష్,ఆళ్ల దేవేందర్, కొడపాక రాజరత్నం, ఆకారపు దుర్గయ్య, ఆకారపు లింగస్వామి యూత్ నాయకులు ప్రజా ప్రతినిధులు, అధికారులు అంగన్వాడి టీచర్ జిపి సెక్రెటరీ ప్రభావతి గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ నూతన ఎస్సై మాలోత్ రమాదేవి మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 26 (మన వార్త ప్రతినిధి)**
సుజాతనగర్‌జి ఇటీవల బదిలీపై సుజాతనగర్ పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన మాలోత్ రమాదేవి సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు గారు కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా మంగళవారం సన్మానించారుఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎస్కే రఫీ కిలారు రామచంద్రరావు కామినేని ప్రవీణ్ కుమార్ చెరుకూరి భద్రరావు వాంకుడోత్ శ్రీకాంత్ బానోత్ పరమేశ్వరి బానోత్ బాలు బాలాజీ సంధ్య భాగ్య హాతిరాం గుగులోతు శీను వాంకుడో త్ రమేష్ సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో భద్రాద్రి జిల్లాకు రెండు రజత పథకాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 26 (మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. ఈనెల 23,24వ తేదీన హైదరాబాద్?లోని లాలాగూడ మిక్స్డ్ రైల్వే స్కూల్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో అండర్ 14 విభాగంలో 30 –32 వెయిట్ కేటగిరీలో కొత్తగూడెంకు చెందిన ఆర్.గణేష్, 48–50 కేజీల వెయిట్ కేటగిరీలో కె.అరుణ్ కృష్ణ రజత పతకాలు సాధించి సత్తా చాటారు. మంగళవారం ఐడీఓసీలోని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర చారి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి గణేష్, అరుణ్ కృష్ణ లను అభినందించారు. జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ మట్టపర్తి రమేష్, బాక్సింగ్ అసోసియేషన్ కోచ్ ఆర్. శ్రీనివాస్, సీనియర్ బాక్సింగ్ ప్లేయర్ మురారి విద్యార్థులను అభినందించారు

## భారతదేశానికి స్వాతంత్రాన్ని తెచ్చింది మహాత్మా గాంధీ అయితే తెలంగాణకు స్వాతంత్రాన్ని తెచ్చిన తెలంగాణ జాతిపిత కేసీఆర్



**–శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్....**
**కుత్బుల్లాపూర్,నవంబర్,26,(మన వార్త)**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఈనెల 29న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న దీక్ష దివాస్ కార్యక్రమ నిర్వహణపై గండి మైసమ్మలోని బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు అధ్యక్షతన మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మల్లారెడ్డి, మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మారెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దీక్షా దివాస్ కార్యక్రమ జిల్లా ఇంచార్జ్ శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి, శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ గత పాలకుల పాలనలో అడుగడుగునా వివక్షకు గురైన తెలంగాణ ప్రాంత అభివృద్ధి కేవలం స్వరాష్ట్ర సాధనతోనే సాధ్యమని నమ్మి "తెలంగాణ వచ్చుడో... కెసిఆర్ సచ్చుడో" అనే ఉద్యమ పంథాలో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసిన దార్శనికుడు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా అందరిని ఏకం చేస్తూ కెసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు నవంబర్ 29, 2009 తేదిని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం దీక్షా దివాస్ పేరుతో నాటి ఉద్యమ తీరును నెమరువేసుకోవడం జరుగుతుంది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి అభివృద్ధి పరిచిన తెలంగాణ అభివృద్ధి ప్రదాత కె సి ఆర్ అని, గత పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి ప్రభుత్వ మార్పుతో నాడు అభివృద్ధి – సంక్షేమం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రజలను అవస్థల పాలు చేస్తున్న కాంగ్రెస్, బిజెపి లకు ఎండగట్టేందుకు తెలంగాణ సమాజాన్ని మరోమారు ఐక్యం చేస్తూ రానున్న రోజుల్లో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వంతో కొట్లాడే బాధ్యత మనందరిపై ఉంది. దీక్షా దివాస్ రోజును స్మరించుకుంటూ దీక్షా దివాస్ రోజున ప్రతి కార్యకర్త తమ ఇంటి ముందు కెసిఆర్ ఫోటోతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు సమర్థవంతంగా సేవలందించాలి ఎస్పీ అఖిల్ మహాజన్...



**వేములవాడ, నవంబర్ 26 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు సమర్థవంతంగా సేవలందిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నా అనంతరం జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని,రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తూ దేశాభివృద్ధిలో బాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్థంభంగా నిలవడమే కాక ప్రపంచ దేశాలకు మన దేశం ఆదర్శంగా నిలవడంలో భారత రాజ్యాంగం ప్రధాన భూమిక పోషిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ మురళి కృష్ణ, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, సి.ఐ లు శ్రీనివాస్, మధుకర్, శ్రీలత, ఎస్.ఐ లు కిరణ్, ఆర్.ఎస్.ఐ లు శ్రవణ్, శ్రీనివాస్,దిలీప్, పోలీస్ కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవ వేడుకలు జరిపిన బహుజన సేన నాయకులు





**–డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా నేటికీ భారతదేశంలోని ప్రతి ప్రాణిని రక్షిస్తున్నాడు...**
**–బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్....**
**వేములవాడ నవంబర్ 26 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకల్లో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, రాజ్యాంగ బుక్ లను పంపిణీ చేసి రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు రాజ్యాంగ కమిటీ 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు నిరంతరం శ్రమించి భారతదేశంలో జీవిస్తున్న ప్రతి ప్రాణికి హక్కులు కల్పిస్తూ సామాజిక సమానత్వం కల్పించిన భారత రాజ్యాంగాన్ని ప్రపంచ మేధావులు ప్రపంచంలో కెల్లా గొప్ప రాజ్యాంగంగా మన భారత రాజ్యాంగాన్ని ప్రశంసించడం దేశంలోని పాలను ప్రపంచమే గర్వించదగినదని అన్నారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను నేటితరం యువత తెలుసుకోవాలని కోరుకున్నారు. నూకలమర్రి మాజీ ఎంపీటీసీ బొడ్డు రాములు మాట్లాడుతూ భారతదేశంలో మన ధర్మ శాస్త్రం సామాజిక సమానత్వం లేకుండా జీవిస్తున్న దేశ ప్రజలకు మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిరంతరం శ్రమించి రాజ్యాంగాన్ని రచించి విముక్తి పరిచారని. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, రాజ్యాంగ ద్వారానే మహిళలకు సమాన హక్కులు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకలమర్రి మాజీ ఎంపీటీసీ బొడ్డు రాములు, శాతరాజుపల్లి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్, బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి లక్కీ సాగర్, నేదూరి శ్రీకాంత్, నేదూరి రాజు, మల్లారం హరీష్,ఆరెల్లి రాజు, ఉల్లెందుల శ్రీను, అలువాల రాము, పొత్తూరి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ లో ముగిసిన వరల్డ్ మ్యాజిక్ షో కార్యక్రమం



**గజ్వేల్ నవంబర్ 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ప్రముఖ మెజీషియన్ అర్జున్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ మ్యాజిక్ షో శనివారం ఘనంగా ముగింపు వేడుకలు నిర్వహించారు వివిధ పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు, అన్ని రంగాల్లో రాణించాలని, చిన్ననాటి నుండి ఒక లక్ష్యం ఏర్పరచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు, గజ్వేల్ లో మొట్టమొదటిసారిగా వరల్డ్ మ్యాజిక్ షో నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో టీచర్ సోమేశ్వర్ రెడ్డి, మధు బాబు, చంటి, ప్రభాకర్ రెడ్డి, విశ్వనాథ్, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్, తిరుపతి రాజ్,నాయకులు అయిత సత్యనారాయణ, దయ్యాల యాదగిరి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతారం లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**ఇల్లంతకుంట నవంబర్: 26 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో భారత రాజ్యాంగం 75వ దినోత్సవం ఉత్సవాల వేడుకలు కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూపల్లి రాఘవరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య–మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య,పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూపల్లి రాఘవరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తిని అందరూ గౌరవిస్తూ ఆచరిద్దామని భారత రాజ్యంగాన్ని అందరికీ ఆమోద యోగ్యంగా రూపొందించి ప్రపంచ వ్యాప్తంగా దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకు వచ్చిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ విశిష్టతను తెలిపారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం బహుజనులమైన మన అందరి పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బడుగు లింగం,మాజీ మండల ఫోరమ్ అధ్యక్షులు చల్ల నారాయణ,దాసు ఒల్లల రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 6 కోట్ల 33 లక్షలతో ప్రారంభం కానున్న బీటీ రోడ్డు పనులు



**–గార్లపాడు నుంచి లింగుపల్లి వరకు బీటీ రోడ్డు...**
**–కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున్ గౌడ్...**

కోయిలకొండ న్యూస్ మండలంలోని గార్లపాడు గ్రామ స్టేజి నుంచి లింగుపల్లి గ్రామం వరకు 6 కోట్ల 33 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన గ్రామ మాజీ సర్పంచ్ దస్తగిరి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి తో కలిసి బీటీ రోడ్డు మరియు గార్లపాడు గ్రామ నూతన బ్రిడ్జి నిర్మాణం పనుల ప్రదేశాన్ని పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ సురేందర్ రెడ్డి తో కలసి పరిశీలించారు. నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి నూతన బ్రిడ్జి నిర్మాణాన్ని, బీటీ రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. నూతన బ్రిడ్జిని, బీటీ రోడ్డును మంజూరు చేసినందుకు పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్, ఆంజనేయులు, మాడా రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ బ్రిడ్జి దగ్గర పనుల ప్రదేశాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు.

## బోల్లపెల్లి శివకుమార్ కు డాక్టరేట్



**హన్మకొండ నవంబర్ 26(మనవార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలంలో సిద్దాపురం గ్రామానికి చెందిన బోల్లపెల్లి శివకుమార్ ఉస్మానియా యూనివర్సిటీ లో చరిత్ర విభాగం లో డాక్టరేట్ ప్రకటించారు ఆర్ట్స్ సైన్స్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. రమేష్ పర్యవేక్షణలో అగ్రికల్చర్, ఇరిగేషన్ మరియు అగ్రోబేసెడ్ ఇండస్ట్రీస్ ఇన్ హైదరాబాద్ స్టేట్ 1853 – 1948 ఏ డి ఎ స్టడీ అనే అంశంపై పరిశోధనలు జరిపి నివేదిక సమర్పించినందుకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను ప్రకటించారు దీనితో పలువురు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## కలతప్పుతున్న దమ్మపేట సంత కనీస సౌకర్యాలు కల్పించాలి



**–సంతకు పూర్వ వైభవం తీసుకురావాలి..**
**–అంటున్న ఆదివాసి నాయకులు తంబళ్ల రవి..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 26 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేటలో మంగళవారం సంత అంటే ఎంతో పేరుంది,సంత వల్ల దమ్మపేటకు ఆహ్లాదకర వాతావరణం ఉండేది,మంగళవారం రోజు సంతలో ఉన్న చిరు వ్యాపారస్తులతో పాటు మిగతా దమ్మపేటలో ఉన్న వ్యాపారస్తులకు కూడా బిజినెస్ ఉండేది,చుట్టు పక్కల ఉన్న ఏజెన్సీ గ్రామాల నుంచి ప్రజలు ఎంతో మంది నిత్యవసర వస్తువుల మరియు ఇతర వస్తువులు కోసం సంత రోజు ఇక్కడికి వస్తూ ఉంటారు,అధికారులు పట్టించుకో పోవడంతో సంతలో కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల వ్యాపారం నిర్వహించడానికి వెనకడుగు వేస్తున్నారు,ఎండకు ఎండుతూ,వానకు తడుస్తూ,చలికి వణుకుతూ వ్యాపారం చేయాల్సి వస్తున్నదనీ,అధికారులు వాళ్ళ బాధను గ్రహించి చిరు వ్యాపారస్తులకు ఉచిత కరెంటు,షెడ్లులు,మంచినీళ్ల సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదివాసి నాయకులు తంబల్ల రవి డిమాండ్ చేశారు.

## భారత రాజ్యాంగం 75వ దినోత్సవం ఘనంగా నిర్వహించారు..



**మల్కాజిగిరి జిల్లా నవంబర్ 26 మన వార్త ప్రతినిధి అంతోని** : భారత రాజ్యాంగం 75వ దినోత్సవం సందర్భంగా గద్దర్ అభిమానుల సంఘం తెలంగాణ అంబేద్కర్ యువ జన సంఘం. అణగారిన ప్రజలహక్కుల పోరాట కమిటి,జజ్జనక కళా మండలి,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,ఎస్సి, ఎస్టీ, ఫెడరేషన్, దేశ ప్రజాలందరికి శుభాకాంక్షలు తెలుపుతు,ఆల్వాల్ అంబేద్కర్ నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. హిందువులకుభగవద్గీత,ముస్లింలకు ఖురాన్, క్రిస్టియన్ లకు బైబిల్, ఉన్నాయి. కానీ దేశాప్రజాల అందరికీ రాజ్యాంగం ఉంది. దాని గీతదాటి పోవడానికి విలులేదురాజకీయాలలో "ఒక వ్యక్తికీ – ఒకే ఓటు, ఒక ఓటుకు ఒకే విలువ" రాజ్యాంగం ప్రజలకు జీవించే హక్కు,న్యాయం, భావప్రకటన స్వేచ్ఛ, సమానత్వం,సాభ్రాతృత్వలను అందిస్తూ రూపొందిచబడిన మన భారత రాజ్యాంగం 1949 నవంబ ర్ 26వ తేదిన ఆమోదించబడి, ఆధుని క భారతావనికి బాటలు వేసిన భారత రాజ్యాంగ ముసాయిదాని చేపట్టిన గొప్ప సందర్భంగా భారతరాజ్యాంగ ముసాయి దా కమిటీలోని మహనీయులను స్మరిం చుకుంటూ నేటి స్వేచ్ఛ, నిన్నటి కృషి చలువే, భారత రాజ్యాంగ దినోత్సవం. "రాజ్యాంగాన్ని – గౌరవిద్దా%శీ%, దాని ఫలాల నుఅస్వాదిద్దాం. రాజ్యాంగాన్ని – రక్షంచుకుందాం, భారత దేశాన్ని – కాపాడుకుందాం,ఈ కార్యక్రమంలో సి. యల్. యాద గిరి,జి. రాజయ్య,డప్పుఆనంద్,బోరింగ్ సురేష్, పెయింటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ బడుగు బలహీన వర్గాలకు విశ్వాసం ఎర్ర జెండా కూనంనేని






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 26 (మన వార్త ప్రతినిధి)**

ఎల్ బి నగర్ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు 100 ఏళ్ల ఘనమైన చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అధికారం లేకపోతే ఆవిరి పోతాయి కొన్ని పార్టీలు కానీ అధికారం ఉన్న లేకున్నా భారత కమ్యూనిస్టు పార్టీ శాశ్వతం ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలి. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అనేక కాలనీలలో ఏర్పాటుచేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది. పేద ప్రజల కోసం ఎన్ని కేసులైన ఎదుర్కొంటాం. పేద మధ్యతరగతి ప్రజలకు ఏ కష్టం కలిగిన ముందు ఉండి పోరాడేది ఎర్ర జెండా మాత్రమేమతోన్మాద శక్తులకు ఏ నాటికీ అయిన చెక్ పెట్టేది ఒక్క ఎర్ర జెండా మాత్రమే.

## ప్రతి గ్రామాన్ని అన్ని విధాలుగా బాగు చేసిన ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం



**–బిజెపి రాష్ట్ర నాయకులు ధరమ్ గురువారెడ్డీ...**
**గజ్వేల్ నవంబర్ 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ బిజెపి కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించిన బిజెపి రాష్ట్ర నాయకులు ధరమ్ గురువారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగ నిర్మాతలు, భారత రాజ్యాంగాన్ని దేశానికి అంకితం ఇచ్చి 75 సంవత్సరాలు అయింది. ఈ 75 సంవత్సరాల భారత రాజ్యాంగ విలువలు దేశాన్ని ఒక సార్వభౌమ దేశంగా నిలబెట్టడానికి ఎంతో మంది నాయకులు మేధావులు కృషిచేసిన వారిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పాత్ర కీలకం, అంతకుముందున్న 65 సంవత్సరాల పాలల్లో ఏ ప్రభుత్వం కూడా సాధించలేని విజయాలు కేవలం ఒక పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశం సాధిస్తూ వచ్చింది. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతకు ముందున్న 65 సంవత్సరాల కాలంలో కూడా ఎప్పుడూ కూడా పేద వాళ్లకు సమన్యాయం చేయలేదని,దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదీవాసీలు, దళితులు, అణగారిన, పీడనకుగురైన వర్గాలు తదితరులున్నారు. వీరి ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగ రచన ఒక సవాల్‌లాంటిదే ఈ నేపథ్యంలో భారత మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ సారధిగా డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటైంది రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఎంతగానో శ్రమించారు రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించాలన్నది ఆయన ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపుదిద్దుకుంది అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారతరాజ్యాంగం ఉన్నతవిలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించింది జనవరి 26, 1950 నుంచి రాజ్యాంగం అమలులోకి వచ్చింది. నవంబర్ 26న రాజ్యాంగసభ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు కనుకనే ఏటా ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ నలగామ శ్రీనివాస్, ఏళ్లు రామిరెడ్డి బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు రాములు, నాయకులు వేదాంతం వెంకటరమణ గజ్వేల్ పట్టణ కుకునూరుపల్లి మండల అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, అనుముల సంపత్ రెడ్డి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు నరసింహ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మా ఇంటి నిర్మాణ పనులకు సహాయం చేసిన గొప్ప వ్యక్తి ఉప్పల వెంకటేష్



**నవంబర్ 26 మన వార్త ప్రతినిది**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామంలోఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణం అసంపూర్తి ఇండ్ల నిర్మాణం లో భాగంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన తలకొండపల్లి మహేష్ తండ్రి పేరు జంగయ్య ఇంటి ఫినిషింగ్ కోసం సిమెంట్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మాజీచైర్మన్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పిటిసి వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇప్పించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన తలకొండపల్లి మహేష్ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకట రెడ్డి మాజీ మండల్ కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఎలమందరెడ్డి చిట్టిల యాదయ్య గ్రామ అధ్యక్షుడు యాదయ్య మాజీ వార్డ్ నెంబర్ భ కి మహేష్ ప్రమోద్ జంగయ్య రామచంద్రయ్య విజయ్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



మహబూబ్నగర్ జిల్లా గండీడ్ మండలంలోని చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించడం జరిగింది భారత రాజ్యాంగానికి ఎంతో విశిష్టత ఉంది పరిపాలన అంశాలు కాకుండా స్వేచ్ఛ సమానత్వం హక్కులు సామాజిక ఆర్థిక బేధాలు వివక్ష లేకుండా ప్రజలను దేశంగా కలిపి ఉంచడంలో రాజ్యాంగానికి ఎంతో కీలక పాత్ర ఉంది. అయితే 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది ఈ రోజునే 2015 నుంచి భారత రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటున్నాం భారత రాజ్యంలో మూడు వందల తొంబై ఐదు ఆర్టికల్స్ ఎనిమిది షెడ్యూల్స్ ఇరవై రెండు భాగాలతో ఏర్పడిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం గత ఏడు దశాబ్దాలుగా జరిగిన మార్పుల్లో ప్రస్తుతం భారత రాజ్యాంగంలో 448 ఆర్టికల్స్ 12 షెడ్యూల్స్ 25 భాగాలు ఉన్నాయి స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఈ రోజుకు ఉన్న ప్రాధాన్యత అటువంటిది భారత రాజ్యాంగం అనగానే ప్రతి ఒక్కరికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గుర్తుకు వస్తారు రాజ్యాంగం కమిటీకి చైర్మన్గా ఉన్న అంబేద్కర్ రాజ్యాంగ రూపకల్పనకు నాయకత్వం వహించారు భారత రాజ్యాంగం మూలాలు 1935 నాటికి భారత ప్రభుత్వ చట్టంలో ఉన్నాయి ఇది సర్వ భౌమ ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా దేశ భవిష్యత్తు నిర్వహించడానికి రూపొందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది అయితే ఇందుకు సంబంధించిన భారతదేశ స్వాతంత్రానికి కొన్ని నెలల ముందు 1946 డిసెంబర్ 6న రాజ్యాంగ పరిషత్ ఆవిర్భావం జరిగింది అప్పటి నుంచి 1949 నవంబర్ 26 వరకు రాజ్యాంగానికి ఒక రూపు తీసుకురావడానికి పెద్ద యుద్ధమే సాగింది రాజ్యాంగాన్ని రూపొందించినందుకు 1947లో కమిటీ ఏర్పడింది దానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షుడుగా ఉన్నారు. రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి రాజ్యాంగం రాయడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, బోయ మల్లేష్, కె.వెంకటయ్య,కె.సికిందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హన్వాడ మండల్ బుద్ధారం గ్రామంలో ఐసిఐసిఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా అజోలా కవర్ల పంపిణీ



మహబూబ్నగర్ జిల్లాహన్వాడ మండలం బుద్ధారం గ్రామంలో ఐసిఐసిఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పాడి పరిశ్రమలు గల రైతన్నలకు అజోల్ల కవర్లను ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ శిరీష గారు అదేవిధంగా ఐసిఐసిఐ ఫౌండేషన్ ప్రతినిధి రవికుమార్ గారు హాజరయ్యారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అగ్రికల్చర్ ఆఫీసర్ శిరీష గారు మాట్లాడుతూ రైతులు ఈ యొక్క అజోల్ల కవర్లను అజోల్ల పెంచుకోవడానికి వినియోగించుకోవాలని అజోలా పెంచుకోవడం ద్వారా ఆవులకు, బర్రెలకు దానలాగా ఉపయోగపడుతుందని అదేవిధంగా ఈ యొక్క అజోల పెంచుకోవడం వల్ల పాలలో ఫ్యాట్ శాతం పెరుగుతుందని దీనికి తోడు ఈ యొక్క అజోల్లను వరిచేలలో వేయడం ద్వారా గాలిలో ఉండే నత్రజనిని పీల్చుకొని కలుపు నివారణ చర్యగా కూడా పనిచేస్తుందని తెలియజేశారు రైతులకు సేంద్రియ వ్యవసాయం పైన అదేవిధంగా వ్యవసాయంలో నూతన ఒరవడిని పరిచయాలు చేస్తున్న ఐసిఐసి ఫౌండేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐసిఐసిఐ ప్రతినిధి రవికుమార్ మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ యందు న్యాయ దినోత్సవము




రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ మరియు చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఈ రోజు 'లా డే' సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మహబూబ్ నగర్ యందు న్యాయ దినోత్సవము' ను నిర్వహించినారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పాపిరెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. భారత రాజ్యాంగం లోని విలువలను, హక్కులను గౌరవించాలని, మంచి ప్రవర్తన తో అందరితో స్వేచ్ఛ పూరింతంగా మెలగాలని మరియు ప్రస్తుతం రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్ల నుండి బయటపడాలంటే ప్రజలలో చైతన్యం రావాలని,సర్వోన్నతమైనా రాజ్యాంగ విలువలను కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు న్యాయమూర్తులు మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ. కె. కళ్యాణ్ చక్రవర్తి, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి వి. శారదా దేవి, మూడవ అదనపు జిల్లా జడ్జి, శ్రీమతి ఆర్. శ్రీదేవి, ప్రిన్సిపాల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి మమత గారు, మూడవ అదనపు జూనియార్ సివిల్ జడ్జి శ్రీమతి నిహారిక జుట్టూర్ మరియు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి భావన గారు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి డి. ఇందిర,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ ప్లీడర్, శ్రీ శ్రీనివాసులు గౌడ్ తదితర న్యాయవాదులు,పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ,మరియు వచ్చే నెల తేదీ:14.12.2024 న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పాపిరెడ్డి గారు ఛాంబర్ లో ఇన్సూరెన్స్ అడ్వకేట్స్, ఇన్సూరెన్స్ మేనేజర్ల తో అధిక మొత్తంలో మోటర్ వెహికిల్ ఆక్సిడెంట్ కేసులను పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని మరియు అధిక మొత్తంలో కక్షిదారులు కేసులలో హాజరు కావాలని మరియు ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియచేసినారు. ఈ మీటింగ్ లో ఇన్సూరెన్స్ అడ్వాకేట్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో క్యాన్సర్ కు బలి అయిన యువకుడు...

**ఎల్కతుర్తి నవంబర్ 26( మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్)**



ఎల్కతుర్తి గ్రామంలో మరో యువకుడిని క్యాన్సర్ బలితీసుకుంది. చిన్నవయస్సు నుండే కష్టపడుతూ అందరి నోళ్లలో నాలికలా మెదిలిన వ్యక్తిని పొట్టనబెట్టుకుంది. అక్కన్నపేట మండలం మంచినీళ్లబండ కు చెందిన బోయిని వినోద్ కు ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన కంబాల ( చికెన్ సెంటర్) రమేష్ రెండో కూతురితో వివాహం జరిగింది. వినోద్ ఆర్థిక పరిస్థితి అంతంతే కావడంతో ఎల్కతుర్తి కి వచ్చి ట్రాక్టర్ నడుపుతూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఏడాది క్రితం గొంతు క్యాన్సర్ వచ్చింది. ఎన్ని ఆసుపత్రులు తిరిగినా క్యాన్సర్ నయం కాకపోవడం తో ఇవ్వాళ సాయంత్రం వాళ్ల స్వగ్రామం మంచినీళ్లబండ లో తుదిశ్వాస విడిచాడు. వినోద్ కు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. ఆస్తిపాస్తులు అన్నీ వినోద్ వైద్య ఖర్చులకే సరిపోయాయి. నిరుపేద కుటుంబానికి చెందిన వినోద్ కు ప్రభుత్వం సాయం అందించాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## పంట అధిక దిగుబడి పై రైతులకు అవగాహన..




**జమ్మికుంట నవంబరు 26 ( మన వార్త):** పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించమే లక్ష్యంగా మంగళవారం రోజున మల్లారెడ్డి విశ్వవిద్యాలయ (వ్యవసాయ విద్యార్థులు)3 నెలల రూరల్ అవేర్‌నెస్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రామ్ లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులని (ఐపీఎం) అనుసరిండం ద్వారా పురుగు మందుల వాడకాన్ని తగ్గించి ఎక్కువ దిగుబడి పెంపు పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పంట మార్పిడి ,లోతుగా దున్నడం, అంతర పంటలు, ట్రాప్ పంట, లింగాకర్షక బుట్టలు , జిగురు ఆకర్షక అట్టలు (పసుపు రంగు, జిగురు అట్ట, నీలిరంగు, జిగురు అట్ట), పాన్ ట్రాప్స్ పండు, ఈగ ఫెరోమోన్ ట్రాప్స్, దీపపు ఎరలు, విషపు ఎరలు, వంటి పర్యావరణ పద్ధతుల గురంచి రైతులకు అవగాహన కల్పించారు. ఇంటరాక్టివ్ చర్చలు, దృశ్య సహాయాలతో రైతులను ప్రోత్సహిస్తూ ఆచరణాత్మకంగా ప్రదర్శించడం ద్వారా.ట్రాప్‌లను ఎలా పొలంలో పెట్టాలో వాటి ప్రాముఖ్యత ప్రయోజనాలను వివరించారు. రైతులు రసాయన మందుల వినియోగాన్ని తగ్గించి ఈ పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు తమ సాగు ఖర్చును తగ్గించి, దిగుబడిని పెంచుకోవచ్చు తెలియజేశారు. ఈ కార్యక్రమంల కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) అశోక్, కౌన్సిలర్ లు దయ్యాల శ్రీనివాస్,బోగం సుగుణ ఎగిత రవీందర్, మహేందర్,కొమురయ్య సమ్మయ్య, బిక్షపతి , దర్మెందర్ , బత్తుల వెంకటమ్మ తో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**శాయంపేట మన వార్త (నవంబర్ 26)** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి దేశ ప్రజల కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని తయారు చేయడం జరిగిందని అన్నారు. అంబేద్కర్ గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. దేశ ప్రజల హక్కుల కోసం ఒక చట్టబద్ధత కలిగి ఉండాలని అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించినట్లు తెలిపారు.

## భారత రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళి



**హసన్ పర్తి నవంబర్26(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హసన్ పర్తి మండల కేంద్రంలో దళిత నాయకుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న హసన్ పర్తి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి రజినికుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల కోసం భారత జాతి ప్రతి పౌరుడు పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ దళిత నాయకులు బోడ యుగంధర్, పోతరాజు పెద్ద ప్రభాకర్, పుల్ల నరేష్, మేకల శోభన్, రాజ్ కుమార్, బిసి నాయకులు దాది మధు, జన్ను రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## దోమలను అరికట్టి ఆరోగ్య సమాజానికి పునాది వేద్దాము

**-గజ్వేల్ డివిజన్ సబ్ యూనిట్ ఆఫీసర్ ,బి. శ్రీనివాస్ కుమార్..**



**గజ్వేల్ నవంబర్ 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ మండల ది లాల్ పూర్ గ్రామంలో సోమవారం రాత్రి ఇంటింటికి తిరిగి ఫ్రీ టాస్ మైక్రో ఫైలేరియా సర్వేలో భాగంగా ఫైలేరియా బ్లడ్ శాంపిల్స్ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైలేరియా రోగకారక క్రిములను వ్యాప్తి చెందుతున్నాయని ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నమన్నారు. మురికి కాలువలను శుభ్రంగా ఉంచుకోవాలని మురుగునీటి కాలువలను లేకుండా జాగ్రత్త తీసుకోవాలని దోమల నివారణకై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఇంట్లోకి దోమలు రాకుండా చర్యలు తీసుకోవాలని దోమతెరలు వాడాలని గుడ్ నైట్, ఓడ మాస్, దోమతెరలు, మస్కిటో లాంటి వాడాలని ఇంట్లో పాత వస్తువులు ,కొబ్బరి చిప్పలు ,కూలర్స్ లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, దోమల వల్ల అనేక రకమైన వ్యాధులు సంక్రమిస్తారని ఫైలేరియా, మలేరియా, డెంగ్యూ ,చికెన్ గున్యా, లాంటివి వ్యాధులు సంక్రమిస్తాయని ,మన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, మన పరిసరాలను కూడా అంతే శుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామంలో సుమారు 300 మందికి బ్లడ్స్ శాంపిల్స్ సేకరించి ఫ్రీ టాస్ మైక్రో ఫైలేరియా సర్వే నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ ఎపెడమిక్ సెల్ సభ్యులు దేవసాని వాసుదేవ్, బి ,దుర్గా గౌడు డి.నాగరాజు,లిఆరోగ్య కార్యకర్తలు, కాసుల జితేందర్ రెడ్డి, ఎస్. ప్రభాకర్. సాయిరాం. సత్యనారాయణ. వెంకట్ రాములు. ఫీల్డ్ వర్కర్ రమేష్ . విలేజ్ సెక్రటరీ వేణుగోపాల్ ఆశ కార్యకర్తలు ఏం. మంజుల. శ్యామల జాంగిరమ్మ %జ ాూ% నికిత. స్వామి ,నారాయణ పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేసినారు.

## మృతుల కుటుంబాలకు అండగా కర్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్



**నవంబర్ 26 మన వార్త ప్రతినిధి**

కడ్తాల్ మండలంలో సేవ చేయడంలో సరిలేరు నీకెవ్వరు అనే విధంగా ముందుకు వెళుతున్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ వివిధ గ్రామాల్లో ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలను జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్.పరామర్శించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులలో మనోధైర్యాన్ని నింపి వారి కుటుంబాలకు ఇలాంటి అవసరం ఉన్న నేనున్నానని భరోసాను కల్పించారు. తదుపరి ఒక్కో మృతుడి కుటుంబానికి 5000 రూపాయలకు చొప్పున నలుగురి మృతుల కుటుంబాలకు ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ చేతుల మీదుగా 20,000 వేల రూపాయల ఆర్థికసహాయాన్నిఅందించారు. మృతుల వివరాలుకడ్తాల్ మండలంలోని బాబ్రీ.కేశని సత్యమ్మ. ఈరెడి సందీప్ రెడ్డి. ఇస్లావత్ శ్రావ్య,టాక్ రాజ్ గూడ గ్రామపంచాయతీ నిన్న హైదరాబాద్ లోని అనుమాన స్పందన మృతి వారి కుటుంబానికి కూడా ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు మంగళపల్లి నరసింహ రాములు నాయక్ మహేష్ యాదగిరి రెడ్డి ఇర్షాద్ కుమార్ వకీల్ యాదయ్య శ్రీను వెంకటేష్ శేఖర్ జగన్ యాదయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ నేరాల బారినుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**-డీ.జియం ఘన్ శ్యామ్ సోలంకి..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 26 (మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పోస్టాఫీసు పి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నేరాల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమము లో ముఖ్య అతిథిగా లిడీ.జియం ఘన్ శ్యామ్ సోలంకి పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పుడు సైబర్ క్రైమ్ నేరాల రోజు రోజు కీ పెరిగిపోతున్నాయి వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా ఈ రోజుల్లో ప్రజలు సైబర్ నేరగాళ్లు ఈ విధంగా ప్రజలను మోసం చేస్తున్నారు కస్టమ్స్ వద్ద పార్శిల్ చిక్కుంది,మి పేరు మీద క్రెడిట్ కార్డు జారీ చేయబడింది,పొరపాటున డబ్బు బదిలీ చేయబడింది, గడువు ముగిసింది,కుటుంబ సభ్యున్ని అరెస్ట్ చేశారు,డిజిటల్ అరెస్టు చేయడం,స్టాక్స్ ట్రేడింగ్ చేయడం ద్వారా ధనవంతులు అవ్వండి,సులభమైన పనులు నుండి పెద్ద మొత్తంలో సంపాదించండి అని పలు పలు విధాలుగా మీకు ఫోన్ చెసి మి దగ్గర డబ్బులు కజేస్తున్నారు కావున స్టేట్ బ్యాంక్ కస్టమర్స్ జాగ్రత్త గా ఉండండి,మీరు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏదైనా చర్య తీసుకునే ముందు వివరాలు పరిశీలించండి,అనుమానాస్పద లింకుల్ని క్లిక్ చేయకండి, తెలియని షేరింగ్ యాప్స్ నీ డౌన్ లోడ్ చేయకండి,ఎవరైనా సైబర్ క్రైమ్ బారిన పడితే తక్షణం 1930 లేదా కి తక్షణం పిర్యాదు చేస్తే మి యొక్క డబ్బు 100%రికవరి అయ్యే అవకాశం ఉంది ,బ్యాంక్ కి సంబంధించి వివరాలకు 18001234 నంబర్ కి ఫోన్ చేయండి,బ్యాంక్ కి వెళ్లి లేదా విడియో ద్వారా నీ అప్డేట్ చేయండి,మి ,అకౌంట్ నంబర్,కార్డు నంబర్, సివివి,ఓటిపి ఎవరికి చెప్పకండి,బెదిరింపులకు మోసపోవద్దు,అత్యాశకు పోయి నష్టాలు తెచ్చుకోవద్దు,అధిక మొత్తంలో అదాయన్నిచ్చే స్కముల విషయంలో జాగ్రత్తలు వహించండినీ లిడి.జియం ఘన్ శ్యామ్ సోలంకి తెలిపారు. ఈ కార్యక్రమములో:ఆర్.యం సత్యనారాయణ,సీయం అబ్దుల్ యజాజ్ ఖాన్,బ్యాంక్ మేనేజర్లు:సింధు భావన,రవి కుమార్,పవన్ కుమార్,ప్రవీణ్ కుమార్,వినోద్ కుమార్,బ్యాంక్ సిబ్బంది,రిటర్డ్ కాస్టమర్ల్ పాల్గొన్నారు.

## కేంద్ర విమానయన శాఖ మంత్రిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి , ఎంపీ డా. కడియం కావ్య



**హన్మకొండ నవంబర్ 26(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కొత్త విమాశ్రాయాల ఏర్పాటుపై మంత్రి తో చర్చించారు. ముఖ్యంగా వరంగల్ మామూనూరు విమానాశ్రయం పనులు త్వరితగతిన పూర్తి చేసి విమాన రాకపోకలు ప్రారంభించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య మంత్రి ని కోరారు. దీనికి మంత్రి వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు అన్ని విధాలా అనుకూలంగా ఉందని రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతులు, భూ సేకరణ పూర్తి చేస్తే రెండు ఏళ్లలో విమానాల రాకపోకలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర రామ్మోహన్ నాయుడు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నాగరాన్ని రాష్ట్ర రెండవ రాజధానిగా అభివృద్ధి చేసేందుకు ఇటీవలే వరంగల్ పట్టణ సమగ్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్, ఓఆర్ఆర్, విమానాశ్రయ ఏర్పాటుకు 4వేల కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు అన్ని విధాలా సహకారం అందిస్తామని అన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పౌర విమానయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు రెండు సంవత్సరాలలో విమానాల రాకపోకలు ప్రారంభం అయ్యే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దింతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎయిర్ పోర్ట్ అథారిటీకి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను సవరించాలి




**-విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలి..**

**-ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి చింతకాయల రాము...**

**హుజూర్ నగర్ నవంబర్ 26 మన వార్త,**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్ను సవరించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్ర%శీ% లో ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యారగాని నాగన్న గౌడ్ ఆదేశాల మేరకు ఐ ఎన్ టీ యూ సి సూర్యాపేట జిల్లా కార్యదర్శి చింతకాయల రాము ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని అత్యధిక ధనవంతుల ఆదాయంపై సంపద టాక్స్ ను పెంచి, విద్యా, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకు కేటాయించాలన్నారు. అడ్డగోలుగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను,విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలన్నారు. 73 షెడ్యూల్డ్ పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న నిత్యవసరాల వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని నిలుపుదల చేయాలని, సింగరేణి కి నేరుగా గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కార్మికులకు కనీస వేతనంగా రూ 26 వేలను, రూ. 10 వేల రూపాయల పెన్షన్ ను అందించాలన్నారు. కాంట్రాక్టు విధానం రద్దుచేసి, ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి,ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు యరగాని గురవయ్య గౌడ్, మేకల నాగేశ్వర రావు, ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి, మలిదశ ఉద్యమకారుడు యడ్ల విజయ్,మద్ద నాగేందర్, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కందుల వెంకటేశ్వర్లు,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు భూపతి శ్రీను, హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేందర్, ఐతగాని వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యాంగ దినోత్సవం



**గజ్వేల్ నవంబర్ 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలసి ఘనంగా నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ దళిత సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు శాసనాలు రూపకల్పన మాత్రమే కాదని కోట్లాది పీడిత ప్రజల ఆశయాలకు ప్రతిబింబమని ఆయన కృషి ఫలితంగా దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నారని తద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శివుడు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నక్క రాములు గౌడ్ మండల మైనార్టీ నాయకులు అజ్గర్ గుండు లక్ష్మణ్ దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో భార్య భర్తలకు తీవ్ర గాయాలు..



**జమ్మికుంట, నవంబర్ 26( మన వార్త):** పట్టణంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై ద్విచక్ర వాహనం, ట్రాలీ ఢీకొని భార్య భర్తలకు తీవ్ర గాయాలయ్యాయి.

జమ్మికుంట పట్టణంలోని రైల్వే వంతెన పై ద్విచక్ర వాహనం, ట్రాలీ డికొనగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం కు చెందిన మొలుగుగరి రాజేష్, స్రవంతి కు తీవ్ర గాయాలయ్యాయి.సంఘటన స్థలానికి 108 చేరుకొని క్షతగాత్రులను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రి వైద్యులు ప్రథమ చికిత్స అనిదించారు.మెరుగైన వైద్యం కోసం హనుమకొండ కు తరలించారు.ఫ్లై ఓవర్ వంతెన పై వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.స్థానిక పోలీసులు ట్రాఫిక్ ను నియంత్రించారు.

## మున్సిపల్ కార్యాలయంలో రాజ్యంగ దినోత్సవ వేడుకలు..



**జమ్మికుంట, నవంబర్ 26( మన వార్త):** 75వ రాజ్యాంగ దినోత్సవన్ని పురస్కరించుకొని జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యంగాన్ని అందరికీ ఆమోద యోగ్యంగా రూపొందించి ప్రపంచ వ్యాప్తంగా దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకు వచ్చిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనిదని కొనియాడారు.1949 నవంబర్ 26వ తేదీన రాజ్యాంగం ఆమోదం పొందిన తరువాత 1950 జనవరి 26వ తేదీన రాజ్యంగం అమల్లోకి వచ్చిందన్నారు.భారతదేశంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమే అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి..



**జమ్మికుంట, నవంబర్ 26( మన వార్త): -న్యాయం చేయాలని కాటిపల్లి రాజు ప్రభుత్వాన్ని కోరారు...**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపెల్లికి చెందిన కాటిపెల్లి లక్ష్మి, తన కుమారుడు కాటిపల్లి రాజు తన తల్లితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 465/బి/4 ధర్మారం శివారులో 0-06 గుంటక భూమి మా తల్లిదండ్రులు 2004 లో కొనుగోలు చేశారు. అప్పటి నుండి ఇప్పటి వరకు మా ఆధీనములోనే ఉన్నది. కానీ 6 నెలల క్రితం నుంచి అట్టి భూమితో ఎలాంటి సంబందం లేని ఏనుగు జయపాల్ రెడ్డి అనే వ్యక్తి, తనకు ఉన్న పలుకుబడిని ఉపయోగించి స్థానికంగా ఉండే కందికట్ల మధుసుధన్, వాసాల రామస్వామి, యాదగిరి, గూడెం రాజు, వీరు కలిసి నా 0-06 గుంటల భూమిని కబ్జా చేయాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దీనిపై నేను ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడముతో ఏనుగు జయపాల్ రెడ్డి, తనకు ఉన్న ఆర్థికబలం, అంగబలంతో స్థానిక అధికారులను జమ్మికుంట టౌన్ సిఐని, మచ్చిక చేసుకొని నా కుమారుడు అయిన కాటిపెల్లి రాజుపై స్థానిక డిప్యూటి తహశీల్దార్ సంతకం ఫోర్జరీ చేసినాడని జమ్మికంట తహశీల్దార్, జమ్మికుంట టౌన్ పోలీస్టెషన్లో నా కుమారుడిపై తప్పుడు కేసు నమోదు చేయించినారు. నాకు జరిగిన ఈ అన్యాయముపై నేను జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ ఆఫ్ కరీంనగర్ లకు ఫిర్యాదు చేసినాను. తక్షణమే స్పందించిన కల్టెకర్ నా పట్టా భూమిపై పూర్తి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని హుజురాబాద్, ఆర్డీవొ కు ఆదేశించారని చెప్పారు. కమీషనర్ ఆఫ్ పోలీస్, కరీంనగర్ నాపై నమోదు అయిన తప్పుడు కేసులపై నివేదిక ఎసిపి, హుజురాబాద్ ను ఆదేశించినారు. అయినప్పటికి క్రింది స్థాయి అధికారుల నుండి సరియైన స్పందన లేకపోవడముతో నేను 8 సార్లు జిల్లా కలెక్టర్ ను, కలిసి న్యాయం చేయాలని, నేను కోరగా 8 సార్లు హుజురాబాద్ ఆర్డీవొ ను జరిగిన పై సమస్యపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించినారు. కానీ ఆర్డీవో నిర్లక్షంగా వ్యవహరించడం వలన సమస్యను తప్పుదొవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ నాపై పెట్టిన తప్పుడు కేసుల గురించి సిపి, కరీంనగర్ ని 4గుసార్లు కొరినప్పటికి క్రింది స్థాయి సిబ్బంది సదరు విషయాన్ని సిపి, కరీంనగర్ దృష్టికి తీసుకవెళ్ళడం లేదని,ఒక సామన్య వ్యక్తినైన నేను నాకు జరిగిన అన్యాయముపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి క్రింది స్థాయి సిబ్బంది ఎనుగు జయపాల్ రెడ్డి ప్రలోబాలకు తలొగ్గి మా సమస్యను కాలయాపాన చేస్తున్నారని అన్నారు. దేవుడు వరమించిన పూజారి కనుకరించలేన్నట్టు ఉంది నా పరిస్థితి మాకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి..



**గంభీరావుపేట నవంబర్ 26 మన వార్త ప్రతినిధి**

సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్-100పై అవగాహన కలిగి ఉండాలని ,ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్-100కు కాల్ చేయాలని ఎస్సై ఎల్. శ్రీకాంత్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో, మంగళవారం రాత్రి మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎల్. శ్రీకాంత్ మాట్లాడుతూ. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులమని రుణమాఫీ వస్తుందని కరెంట్ బిల్లు కట్టాలని, కేవైసీ అప్డేట్ చేయాలని, విదేశాలలో మీ పిల్లలు ఉంటే వారి పేరు చెప్పి అక్కడ నేరం చేశారని చెప్పి మోసం కాల్ చేస్తారు. మీకు తెలియని లింకులు పంపిస్తే ఓపెన్ చేయవద్దు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, పిల్లల ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉన్నాయా, ఇంటికి ఏమైనా ఆన్లైన్ ద్వారా పార్సల్స్ వస్తున్నాయా ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు ఉంటే ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని తెలిపారు. యువతి యువకులను గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రుల పై ఉందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అట్టి వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ , షీ టీమ్స్ జరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, వీపీవో శ్రీనాథ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హసన్ పర్తి నవంబర్26(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):** హసన్ పర్తి మండల కేంద్రంలోని సుధాన్ పల్లి గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు 12లక్షల రూపాయల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణానికి, ఐదు లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకు స్థాపన చేశారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. అంగన్వాడి పిల్లలకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం, గ్రామంలోని 222 మంది రైతులకు కోటి నలభై లక్షల రుణమాఫీ చేశారని, టెక్నికల్ సమస్యలతో రుణమాఫీ కానీ వారికి కోసం ప్రభుత్వం రుణమాఫీ చేయడానికి కట్టుబడి ఉందని అన్నారు. గ్రామంలో ఇతర సమస్యలను పూర్తి చేస్తానని, గ్రామ రైతుల కోసం కెనాల్ కాలువ శుభ్రం చేయించి అందుబాటులోకి తీసుకొని వస్తామని, రైతులు కోరిన రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,డిప్యూటీ తహసీల్దార్ రహీం , ఏపీవో విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, తంగళ్ళపల్లి తిరుపతి, మాజీ సర్పంచ్ పెసరు శ్రీనివాస్ రెడ్డి, ఆకారపు రాజు, కొడెపాక నరేష్,ఆళ్ల దేవేందర్, కొడపాక రాజరత్నం, ఆకారపు దుర్గయ్య, ఆకారపు లింగస్వామి యూత్ నాయకులు ప్రజా ప్రతినిధులు, అధికారులు అంగన్వాడి టీచర్ జిపి సెక్రెటరీ ప్రభావతి గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో డ్రగ్స్ కలకలం భారీగా డ్రగ్స్ పట్టివేత

**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాస్కర్ చారి,నవంబర్26,మనవార్త.**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం శారాజ్ పేట గ్రామంలో శ్రీ యాదాద్రి లైఫ్ సైన్స్ కెమికల్ ఫ్యాక్టరీ లో గుట్టు చప్పుడు కాకుండా నిషేధిత డ్రగ్స్ తయారుచేసి బొంబాయికి చెందిన సాల్మాన్,సలీం సాయక్ ముఠాకు డ్రగ్స్ సరఫరా చేసే ముఠాను రాచకొండ పోలీసులు బీబీనగర్ టోల్ గేట్ అండర్ బ్రిడ్జ్ సమీపంలో నిషేధిత డ్రగ్స్ ను వలపన్ని పట్టుకొని సీజ్ చేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ రాజేష్



చంద్ర మీడియా సమావేశం లో వెల్లడించారు. ప్రైవేట్ వ్యాపారంలో ఆర్థికంగా నష్టపోయిన ఉప్పల్ కు చెందిన కృష్ణారెడ్డి తక్కువ సమయంలో డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో జీడిమెట్లకు చెందిన ఇస్మాయిల్ అనే వ్యక్తితో కలిసి నిషేధిత డ్రగ్స్ తయారీకి ప్రణాళికలో సిద్ధం చేసుకున్నారు. యాదగిరిగుట్ట మండలం షారాజిపేట గ్రామంలో నిరుపయోగంగా ఉన్నటువంటి శ్రీ యాదాద్రి లైఫ్ సైన్స్ కెమికల్ ఫ్యాక్టరీ లో గ్రామెటీరియల్ తీసుకొచ్చి నిషేధిత డ్రగ్ 24 కోట్ల విలువ చేసే120 కిలోల నిషేధిత ఎఫ్రడీన్, మెఫాడ్రోన్, తయారుచేసి బొంబాయికి తరలించేందుకు రెండు కార్లు టీఎస్ 09 %జుశ 1701,ూూ 10. దీ+%1888 హుందాయ్ కార్లో తరలించేందుకు ప్రయత్నించగా అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. పోలీసులకు విశ్వాస సమాచారం అందడం మేరకు వీరిపై నెలరోజుల నుండి నిఘా పెట్టినట్లు తెలిపారు. రాచకొండ పోలీసులు, తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో నేతృత్వంలో డ్రగ్స్ ముఠాను మాటువేసి మేరుపుదాడి చేసి పట్టుకున్నారు. ముఠా సభ్యులైన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సంబంధించిన ఐదుగురు వ్యక్తులను పరారీలో ఉన్నట్లు కేసు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లుగా వెల్లడించారు. జిల్లాలో నిషేధిత మత్తు పదార్థాలు గంజాయి లాంటి క్రయవిక్రయాలు దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లు గోప్యంగా ఉంటాయని, ఎవరైనా సమాచారం ఉంటే నిర్భయంగా పోలీసులకు తెలపాలని అన్నారు.ఎస్ పి సీతారాం,డీసీపీ రాజేష్ చంద్ర, డి.ఎస్.పి శ్రీధర్ నేత్రత్వంలోపనిచేసి డ్రగ్స్ కేసును చేదించిన టీ.జీ.ఏ.ఎన్. బీ. ఇన్స్పెక్టర్ పి. రమేష్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ జయరాజు, నవీన్ కాంత్, మధు, శుభం, ఉదయ్ లను అభినందించారు. ఎసిపి రవి కిరణ్ కుమార్ రెడ్డి, సిఐలు సురేష్ కుమార్,సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**శాయంపేట మన వార్త (నవంబర్ 26)** శాయంపేట మండలంలోని పెద్దకోడపాక ఐకెపి,జోగంపల్లి ఒడీసీఎంఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి తనిఖి చేశారు.వరిధాన్యం 17% తేమ శాతం ఉండేటట్లు చూడాలని ధాన్యం సెంటర్లో పోయకముందు ఆరబెట్టి తుర్పాల పట్టీ తేవాలని రైతులకు సూచించారు.మిల్లర్లు ఏమైనా ఇబ్బందులు కానీ లారి ట్రాన్స్ పోర్ట్ ఇబ్బంది ఉంటే వెంటనే తెలియపరచాలని రైతుల పేర్లు మిల్ కు పంపగానే వెంటనే ఒపీఎంఎస్ లో నమోదు చేయాలని సెంటర్ నిర్వకులకు తెలియజేశారు.అనంతరం ఏఈఓ పంట వివరాలు అడిగి తెలుసుకొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సత్యనారాయణ,ఎఫ్ ఐ, ఆర్ఐ రైతులు పాల్గొన్నారు.

# మాల ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి...



**ఇల్లంతకుంట నవంబర్: 26 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం:డిసెంబర్ 1-12-2024 న,ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల,సింహగర్జన పోస్టర్ ను, ఇల్లంతకుంట మాల మహానాడు మండల కేంద్రంలో ఆవిష్కరించడం జరిగింది,మాలమహానాడు అధ్యక్షుడు ఎలుక రామస్వామి మాట్లాడుతూ,మాలల ఆత్మగౌరవం కోసం జరిగే సింహా గర్జన సభను మండలం లోని నా మాల కులబందవులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాను.ఇట్టి కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్,మండల ప్రధాన కార్యదర్శి జక్కుల రాజు, ఉపాధ్యక్షులు సొల్లు కనకయ్య,ఎలుక స్వామి, గూడ బాబు,మాజీ ఎంపిటిసి, మాసం రాజ శేఖర్,మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు మామిడి హరీష్,ఎల్లం, మహేందర్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అభిమానం చాటుకున్న నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్...



**కరీంనగర్ నవంబర్ 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

మంగళవారం రోజున కరీంనగర్ లోని టీటీడీ కల్యాణ మండపంలో కార్తీక దిపోత్సవం పెద్ద ఎత్తున నిర్వహించిన సుగుణాకర్ రావు వారి సతీమణి పద్మకి వారి మీద ప్రేమ అభిమానంతో సొంత అమ్మ నాన్న లెక్క భావించి వికలాంగుడు ఓదెల నరేష్ శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి పట్టు వస్త్రంతో ఘనంగా సన్మానించరు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా భక్తిశ్రద్ధలతో సుగుణాకర్ రావు మంగళవారం రోజున కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుగుణాకర్ రావు వారి సతీమణి పద్మ వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలకు సుఖసంతోషాలతో ఈ కార్తిక దీపోత్సవం సందర్భంగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్న నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్.

# ఇంటి యజమాని పై దాడి కేసు నమోదు..

**జమ్మికుంట, నవంబర్ 26( మన వార్త):**

ఇంటి యజమాని పై దాడి చేశారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సీఐ రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోనిమారుతినగర్ కు చెందిన పొనగంటి రవి ఇంటిని రామచందర్ అనే వ్యక్తి లీజుకు తీసుకున్నాడు.రామచందర్ కు సంబంధించిన లేబర్లను అందులో కిరాయికి ఉంచి అందులోని ఒక గదిని అతని ఇంటి దగ్గర ఉన్నటువంటి రమేష్ కి కిరాయి ఇచ్చాడు, ఆ ఇంటిని రమేష్ తిరిగి అతని మిత్రుడైన శంకర్ కి నెలకి వెయ్యి రూపాయల కిరాయి చొప్పున అద్దెకు ఇచ్చాడు. ఆ ఇంటికి సంబంధించిన కిరాయి 10 నెలలుగా ఇవ్వకపోవడంతో నాగిల్ల రామచందర్ ఆ ఇంటికి తాళం వేసాడు.25 సోమవారం ఉదయం ఆలకుంట్ల రమేష్, అతని భార్య రజిత, తన తమ్ముడు మరియు శంకర్ లు రామచందర్ ఇంటి మీదకి వెళ్లి దాడి చేసి చేతులతో కొట్టారని నాగిల్ల రామచందర్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.